శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మేదరమెట్ల సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోవాలి

**- రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మార్చి 3న మేదరమెట్లలో జరగనున్న సిద్ధం మహాసభ చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. మేదరమెట్ల సిద్ధం సభ నిర్వహణపై నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో భీమిలి, ఏలూరు, రాప్తాడులలో మూడు చోట్ల సిద్ధం సభలు నిర్వహించడం జరిగిందని, చివరిగా మేదరమెట్లలో ఆఖరి సిద్ధం మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో అన్ని వర్గాల సంక్షేమానికి అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించేలా ఏర్పాటు చేస్తున్న సిద్ధం మహాసభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దిగ్విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రాప్తాడు మహాసభకు పది లక్షలకు పైగా ప్రజలు హాజరయ్యారని, మార్చి3న జరగనున్న మేరదమెట్ల సిద్ధం సభకు 15లక్షలకు తగ్గకుండా ప్రజలు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాక జగన్‌మోహన్‌రెడ్డి భవిష్యత్తులో అమలు చేయనున్న సంక్షేమ పథకాలు మేదరమెట్ల సభలో ప్రకటిస్తారని పేర్కొన్నారు.

## గ్రూపు పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** గ్రూపు-2 స్క్రీనింగ్ టెస్ట్(ఆబ్జెక్టివ్) వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 80 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమ్మికూడటం నిషేధం, పరీక్షా కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్లను మూసివేయాలి. ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 9.30గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్‌లలోనికి అభ్యర్ధులను అనుమతిస్తామన్నారు. ఉదయం 10.15గంటలకు ఒక నిమిషం దాటినా అభ్యర్ధులను వ్రాత పరీక్షకు అనుమతించరు. అభ్యర్థులు ఎవరు మొబైల్ ఫోన్స్ తీసుకురావద్దు.. లోనికి అనుమతించబడదని, రాత పరీక్ష రాసే అభ్యర్ధులు హాల్ టికెట్‌లో సూచించిన నియమ నిబందనలు పాటించాలని సూచించారు. ఇన్విజిలేటర్‌లు గాని, అభ్యర్ధులు గాని సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యూలేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్ధులు బయటకు వెళ్ళుటకు అనుమతించరన్నారు. ఈ విషయాన్ని గమణించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. ప్రతి సెంటర్ నందు ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అదికారి పర్యవేక్షణలో పోలీసు సిబ్బందితో బందోబస్తు అదనంగా రక్షక్ మొబైల్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## సోమిరెడ్డి టికెట్ టెన్షన్ టెన్షన్



**మనుబోలు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి తొలి జాబితాలో టికెట్ ప్రకటించకపోవడంతో నియోజకవర్గంలో టెన్షన్ మొదలైంది. రాష్ట్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మిత్రపక్షం జనసేన శనివారం తొలి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ జాబితాలో ఖచ్చితంగా సోమిరెడ్డి పేరు ఉంటుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భావించారు. అందుకు భిన్నంగా సోమిరెడ్డి పేరు ప్రకటించకపోవడం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ఒక్కింత ఆందోళనలో మునిగిపోయారు. ఇక్కడ సోమిరెడ్డి అభ్యర్థి అని, చాలా ఏళ్లుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అలాంటి అభ్యర్ధిని తొలి జాబితాలో ప్రకటించకపోవడం కూడా నాయకుల్లో ఒక్కింత అసహనం కనిపిస్తుంది. రాష్ట్ర మాజీ మంత్రి, ప్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని నియోజకవర్గంలో కొనసాగించాలని నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ ప్రత్యర్ధి వైకాపా అభ్యర్ధి రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సరైన పోటీ అభ్యర్ధి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అని నియోజకవర్గ నాయకులు చెబుతున్నారు. ఒక వేళ సోమిరెడ్డికి టికెట్ ఇవ్వకుండా వేరే కొత్తవారిని ప్రకటిస్తే పరిస్థితులు భిన్నంగా ఉంటాయని నేతల్లో కలవరం మొదలైంది. తొలి జాబితాలో టికెట్ ఇవ్వకపోవడం కూడా ఒక్కింత ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇప్పటికే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం పేరుతో అన్ని గ్రామాల్లో పర్యటించడం, ప్రచారం చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో సోమిరెడ్డికి టికెట్ కేటాయించకపోవడం పార్టీ శ్రేణుల్లో కలవరం పుట్టిస్తుంది.

## వైభవంగా గణపతి పూజ



మర్రిపాడు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త : మర్రిపాడు మండలం నందవరంలోని శివాలయంలో శనివారం ఉదయం నుండి వేదపండితుల నడుమ ఎంతో వైభవంగా గణపతి పూజ ను ప్రారంభించారు. నాలుగురోజులు జరిగే కార్యక్రమాలు ప్రతిష్ట విగ్రహాలు శోభాయాత్ర, గ్రామోత్సవం, నవగ్రహ సహిత , జీవధ్వజ కుంభాభిషేక ,నాగప్రతిష్ట ఆదివారం నుంచి28వరకు జరిగే మహోత్సవ కార్యక్రమానికి వేలాది గా భక్తులు తరలివచ్చి శ్రీవిశాలాక్షి సమేత శ్రీవిశ్వేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని , అనంతరం ఆత్మకూరు సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్‌కంచి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పరమేశ్వర్‌రెడ్డిని శివాలయం ట్రస్ట్ చైర్మెన్ గొల్ల శ్రీరాములు, వై.మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో రాంపల్లి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, నందవరం గ్రామ పెద్దలు ఒంటెద్దు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మి, నూనెప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండను దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



వలేటివారిపాలెం పిబ్రవరి, 24, ప్రభాతవార్త మండలంలోని మాలకొండ దేవాలయాన్ని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి తర్లాడ రాజశేఖరరావు దంపతులు, కందుకూరు కోర్టు సబ్‌జడ్జి ఎన్ మధుసూధనరావులు సందర్శించారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి.శ్రీనివాసరావు ఆధ్వర్యలో ఆలయ పూజారులు వేద మంత్రాలు, మంగళవాయిద్యాలతో న్యాయ మూర్తులను స్వాగతించారు. ఆలయ ప్రధాన పూజారి గౌరీ, వీరిచే శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే కె.రోశయ్య సతీసమేతంగా ఆలయ సన్నిధిలో శ్రీ నారసింహసుదర్శన హోమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. వలేటివారిపాలెం ఎస్సై బి.బి మహేంద్రనాయక్ శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసులు ఆలయ అధికారులు శ్రీనివాసులు, నారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రెడ్డిపాళెంలో వృద్దురాలు దారుణ హత్య



**బుచ్చి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రెడ్డిపాళెంలో గణేశం బుజ్జమ్మ అనే వృద్దురాలు దారుణ హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలన్నా జిల్లా ఎఎస్పి సౌజన్య, రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి, సిఐ హైమరావు, ఎస్ఐ .మహేంద్ర పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టిం సంఘటనా స్థలన్ని పరిశీలించగా ఆదారాలు స్వీకరింస్తున్నట్లు వారు తెలిపారు. పోలీసుల కధనం మేరకు బుజ్జిమ్మ అనే వృద్దు రాలు గత మూడు రోజుల నుండి కనబడకపోగా, ఇంట్లో నుండి చెడువాసన రాగా చుట్టుపక్కల వారు వెళ్లి చూడగా వృద్దురాలు మృతి చెంది ఉంది. ఇంట్లో చూడగా బీరువా పగలొట్టి ఉంది. వెంటనే స్దానికులు, ఆమె కుమారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి సంఘటనా స్దలన్నా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## వైభవంగా శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతం



**సంగం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీసత్యనారాయణస్వామి వారి సామూహిక వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు స్వామి వారి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. స్వామి వారి వ్రత కథల యొక్క ఫలితాలు తెలియజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామి వారి ప్రసాదం అందజేశారు.

## కోనలో వైభవంగా నృసింహునికి పుష్పయాగం



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి24 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం మాఘ పౌరమిపర్వదినం సందర్భంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 4 గంటలకు స్వామి వారి మూల మూర్తికి అభిషేకం, ఉదయం 8.30 లకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, తేనే. నెయ్యి, పంచదారపసుపు, కుంకుమ, చందనం, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పలు రకాలైన పండ్ల రసాలతో ప్రత్యేకంగా అభిషేకం(స్నపన తిరుమంజనం) నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు వివిధ రకాలైన పుష్పాలతో పెద్ద ఎత్తున స్వామి వారికి ప్రత్యేకంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గోనుపల్లి గ్రామానికి చెందిన మద్దిశెట్టి చిరంజీవి, దేవసేన దంపతులు వ్యవహరించారు. ఆలయ మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి నిర్వహించిన పుష్పయాగంలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చక స్వాములు స్వామి వారి పుష్పయాగంలో వున్న పుష్పాలను భక్తులకు ప్రసాదంగా ఆందజేశారు. భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీ కమిషనర్ కె. విజయ సాగర్ బాబుపర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలు, ఆలంకరణలు ఆలయ ప్రధానార్చక స్వాములు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, వేదపండితులు నాగ రాజు స్వామి తదితరులు వేదమంత్రోచ్ఛరణలతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.



## నల్లబాలెంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కాకాణి



**పొదలకూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** మండలంలోని నల్లబాళెం గ్రామంలో 23.94 లక్షల రూపాయాలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం ప్రారంబించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు నల్లబాలెం గ్రామంలో 112 మందికి 178 ఏకరాల అసైన్మెంట్ పట్టాలు పంపీణి చేశామని వెల్లడించారు. అలాగే తాటిపర్తి గ్రామ పంచాయితీ పరిధిలో 2019- 24 మద్యకాలంలో వివిధ అభివృద్ధి పనుల క్రింద 24.96 కోట్ల రూపాయాలు నిధులు ఖర్చు చేశామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధిని చేపడుతూనే సంక్షేమాలను అదే స్దాయిలో అమలు చేస్తు సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళుగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో వేలు పెట్టలేక విమర్శించేందుకు వీలు కాక దగా మాటలతో తెలుగుదేశం పార్టీ వ్యవహారిస్తుందని ప్రజలు జరుగుతున్న పరిణామాలు నిశితంగా గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో పూర్తి స్దాయి మెజార్టీలతో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు వైసిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలందరు తమ ఓటు ద్వారా కృతజ్ఞత తెలిపిందుకు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నా రు. మండలాధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాకాణి అభిమానులు పాల్గోన్నారు.

## సచివాలయాలు తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్ధ పరిధిలోని 48/1, కోట మిట్ట1, 48/2 కోటమిట్ట2, 48/3 చిన్నబజారు, 49/2 రామిరెడ్డి వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్‌మర్మత్ శనివారం తనిఖీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా చేర్చాలని సూచించారు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేయాలని కమిషనర్ సూచించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించి, పేదలందరికీ గృహాలు, కార్యాచరణలో భాగంగా రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. వివిధ సంక్షేమ పథకాల రికార్డులు పరిశీలించారు. సచివాలయాల్లో పెండింగులో ఉన్న సేవలను గడువులోగా పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు, సలహాలు చేశారు. స్పందన, జనన్నకు చెబుదాం ఫిర్యాదులు, అస్థిపన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.

## సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే రిజర్వాయర్ నిర్మాణం పనులు



**కలువాయి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** రిజర్వాయర్ నిర్మాణం కలగా మిగిలిపోతుందనుకునే తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే రిజర్వాయర్ నిర్మాణం పనులను ప్రారంబించడం జరిగిందని మాజీ ఎంఎల్‌సి వైసిపి సీనియర్‌నాయకులు మాదాసు గంగాదరం తెలిపారు. కలువాయి మండలంలోని వెంకటరామరాజుపేట ప్రాతంలో తెలుగుగంగ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద జరుగుతున్న పనులను శనివారం మాదాసు పరిశీలించారు. జరుగుతున్న పనులపై డిఇఇ శ్రీనివాసులురెడ్డితో మాట్లాడారు. అనంతరం విలేఖర్ల సమావేశంలో మాదాసు మాట్లాడుతు రిజర్వాయర్ నిర్మాణం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహాయంతో ప్రారంభం అయిందని అన్నారు. ప్రస్తుతం ఈ రిజర్వాయర్ నిర్మాణం పనులు పూర్తి అయితే కుల్లూరు 360 ఏకరాలు, మాదన్న గారిపల్లి 540 ఎకరాలు, చింతలపాళెం గ్రామాలలోని 300 ఏకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. కేవలం ముఖ్యమంత్రి చొరవతో త్వరితగతిన పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాదాసుతోపాటు డిఇఇ శ్రీనివాసులురెడ్డి, జెఇ మల్లికార్జున, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, గ్రామస్తులున్నారు.

## ఓటు నమోదు అర్హులందరికీ అవగాహన కల్పించండి




**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త** నెల్లూ రు నగరంలో డిగ్రీ స్థాయి విద్యార్థులంతా ఓటు హక్కు అవశ్యకతపై అవగాహన పెంచు కుని, పరి చయస్థులందరితో బాధ్యతగా ఓటరు నమోదు చేయించాలని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు నెల్లూరు సిటీ నియోజకవర్గ 117రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ సూచించారు. మీడియా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక ఆచారీ వీధిలోని కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల ప్రాగణంలో ఓటు నమోదు చైతన్యంపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా కమిషనర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు పొందాలని, ఓటు ఆవశ్యకతపై తోటివారికి అవగాహ న కల్పించాలని కోరారు. ప్రతి ఓటు అత్యంత విలువైనదని, విజేతలను నిర్ణయించడంతో ఒక్క ఓటూ కూడా కీలకపాత్ర పోషించే అవ కాశం ఉందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల వెబ్‌సైట్ తెలుసుకుని, నమోదు కాని వారికి సమా చారం అందించాలని సూచించారు. భారతదేశంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విద్యార్థులకు వివరించిన కమిషనర్ ద్వారా విద్యార్థులు సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## వీపీఆర్ వైసీపీని వీడడం ఆయన వ్యక్తిగతం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల పార్టీకి రాజీనామా చేయడంపై రాజ్యసభ సభ్యులు విజయ్‌సాయిరెడ్డి స్పందించారు. వేమిరెడ్డి స్వతహాగా వివాదరహితుడని, అలాంటి వ్యక్తిపై తాము విమర్శలు చేసే పరిస్థితి లేదన్నారు. ఆయన పార్టీకి రాజీనామా చేయడం తన వ్యక్తిగతమని, ఈ విషయంపై వైఎస్సార్‌సీపీ నాయకులు ఎవరు విమర్శించరన్నారు. ఎన్నికల ముందు నేతలు పార్టీలు మారడం సర్వసాధారణమని, ఇలాంటి విషయంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా నూతన అధ్యక్షుడిని ప్రకటిస్తామని తెలిపారు.

## దివ్యాంగురాలికి ఫ్యాన్ వితరణ చేసిన హ్యాపీ సేవా సంస్థ



**కావలి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చినరాముడుపాళెం గ్రామానికి చెందిన కటారి రాజేశ్వరి అనే దివ్యాంగురాలికి గుప్త దాత సహకారంతో శనివారం టేబుల్ ఫ్యాన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ మంచానికే పరిమితమైన దివ్యాంగురాలు రాజేశ్వరి పరిస్థితి తెలుసుకుని దాత సహకారంతో వారి నివాసానికి వెళ్లి టేబుల్ ఫ్యాన్‌ను వితరణ చేయడం జరిగిందన్నారు. దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదుకొని చేతనైన సహాయం చేయాలని కోరారు. దివ్యాంగులకు తమ సంస్థ అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారు చేవూరు ప్రభయ్య, కోడూరు సోమయ్య, కాటంగారి లోకేష్, దివ్యాంగురాలు రాజేశ్వరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేపటి మందకృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయండి

**రాపూరు, ఫిబ్రవరి24ప్రభాతవార్త :** ఈ నెల 26వ తేదిన నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎఎప్, అనుభందసంఘాల సమావేశానికి హాజరు కానున్న యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకుంట వెంకటయ్య మాదిగ కోరారు. ఈ కార్యాక్రమానికి వెంకటగరి నియోజకవర్గంలోని మాదిగ ఉపకులాలకు చెందిన ఆందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగలకు సంబందించిన పలు అంశాలపై క్షుణ్ణంగా చర్చించనున్నట్లు తెలిపారు.

## నేడు రూరల్ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**పొదలకూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవాన్ని పట్టణంలోని బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించనున్నట్లు ఏపి ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యాక్షులు మెంటా వీర బ్రహ్మం గుప్తా తెలిపారు. ఇందుకు సంబందించి ఆహ్వాన పత్రికలను స్థానిక కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు త్వరలో యువజన సంఘ కార్యవర్గాన్ని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రూరల్ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి రాష్ట్రస్థాయి నాయకులు హాజరౌతారని తెలిపారు. ఈకార్యక్రమానికి ఆర్యవైశ్యులందరు హజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు అమర్తలూరు చెంచయ్య, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవాద్యక్షులు చిట్లూరు వెంకట సుబ్రమణ్యం, రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు రాజా సురేంద్రబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు తన్నీరు సురేష్‌బాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు గుర్రం మీరా మదు, మండల ఆర్యవైశ్య యువజన సంఘం అద్యక్షులు పైడా కామేశ్వరం, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం ఉపాధ్యాక్షులు జొన్నలగడ్డ బ్రహ్మయ్య, రూరల్ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ తదితరులు పాల్గోన్నారు.

## కావలి ఎమ్మెల్యే పాలనలో అవినీతి, భూదందా, దాడులు !



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాలనలో కావలి నియోజకవర్గంలో అవినీతి, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, భూ మాఫియా, దళితులపై దాడులు ఎక్కువయ్యాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణంలో బిజెపి ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. తుమ్మలపెంట రోడ్డు, ముసునూరు రోడ్డు అధ్వానంగా మారి ప్రమాదాలకు నిలయాలుగా మారాయన్నారు. రోడ్లు వేయలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వుందన్నారు. కావలి పట్టణంలో వైకుంఠపురం బ్రిడ్జి ఏళ్లు గడుస్తున్నా పూర్తి చేయక నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. అమృత పథకం కింద కావలి మున్సిపాల్టీకి కేంద్ర ప్రభుత్వం వంద కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులను పూర్తిగా దారిమళ్లించి దుర్వినియోగం చేశారన్నారు. ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరికలు చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం వైసిపి ప్రభుత్వం చేస్తుందన్నారు. మరో 50 రోజులలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఐదేళ్ల పాటు అనుభవించిన వేదనను ఓటు రూపంలో ఈ ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు. కావలి నియోజకవర్గంలో ఎస్సీలు, బిసిలపై వైసిపి నాయకులు దాడులు చేశారన్నారు. అక్రమ కేసులతో వారిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రానున్న ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రజాపోరులో ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, ప్రజాపోరు జిల్లా కోకన్వీనర్ బెల్లంకొండ మాల్యాద్రి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దండా కృష్ణారెడ్డికి సన్మానం



**అల్లూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అల్లూరు వైసిపి పార్టీ కార్యాలయంలో వైసిపి నగర కన్వీనర్ దండా కృష్ణారెడ్డిని శనివారం వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్ ఘనంగా సన్మానించారు. ముందుగా వైసిపి శ్రేణులు భారీ కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం దండా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కమిటీలో నాకు చోటు కల్పించినందుకు అల్లూరు మండల వైసిపి శ్రేణులు నన్ను ఘనంగా సన్మానించడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల రూరల్ అధ్యక్షులు బీద రమేష్ యాదవ్, ఉస్మాన్ షరీఫ్, బత్తుల మోహన్‌రెడ్డి, బత్తుల భక్తవత్సలరెడ్డి, మధురెడ్డి, మల్లికార్జున, చెంతాటి కరుణాకర్, పెనుమల్లి ప్రతాప్‌రెడ్డి, మాధవ, ఏలూరు శివకుమార్‌రెడ్డి, పరవళ్ల రాఘవరెడ్డి, ధైవాదీనం, మునిరాజా, అల్లూరు మండల వైసిసి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

**ఆత్మకూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :** ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటిస్తారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు ఈనంతసాగరంలోని నేషనల్ ఫంక్షన్ హాల్లో మండల క్లస్టర్ ఇన్‌చార్జులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు , పరిశీలకులు, వైసిపి నాయకులతో సమావేశం నిర్వహిస్తారని, సాయంత్రం 4.30గంటలకు మర్రిపాడు మండలంలో బ్రాహ్మణపల్లిలో ఎమ్మెల్యే నివాసంలో మర్రిపాడు మండల క్లస్టర్ ఇన్‌చార్జులు, సర్పంచ్‌లు, ఎంపిటిస సభ్యులు, పరిశీలకులు, వైసిపి నాయకులతో సమావేశం నిర్వహిస్తారని వారు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పరిశీలన



**సైదాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగసముద్రం, వేములచేడు, పాలూరు, అనంతమడుగు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సెక్టార్ ఆఫీసర్ పురుషోత్తం శివకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ప్రరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఎస్సై నాగయ్య, బీఎల్‌ఓలు ఉన్నారు.

## జెండా చెట్టు సెంటర్‌లో డ్రైనేజి పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ;** కావలి పట్టణ జెండా చెట్టు సెంటర్‌లో డ్రైనేజి పూడికతీత పనులను శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఆ ప్రాంతంలోని వ్యాపారసంస్థల వద్దకు వెళ్లి వ్యాపారుల్ని ఆప్యాయంగా పలకరించారు. పూడికతీత పనులను పూర్తి స్థాయిలో చేపట్టాలని అధికారుల్ని ఆదేశించారు. ఆయన వెంట వైసిపి నేత మండలి కృష్ణారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీలను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

**పొదలకూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మైనార్టీలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి షేక్ అమీర్‌భాషా ,తిరుపతి పార్లమెంట్ టిడిపి మైనార్టీ సెల్ అద్యక్షులు షేక్. జమీర్‌భాషా, పొదలకూరు మండల టిడిపిమైనార్టీ సెల్ అద్యక్షులు షేక్ .ఖాదర్‌బాషా, సంయుక్తంగా వైసిపి ప్రభుత్వంపై ఆరోపణ చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో శనివారం మైనార్టీనాయకులు మీడియా సమవేశం నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జోహార్ ఎన్‌టిఆర్ అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గతంలో టిడిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మైనార్టీలకు దుల్హాన్ పథకం, తద్వారా 50 వేలు మైనార్టీ కార్పోరేషన్ ద్వారా లక్షరూపాయాలు సబ్సిడి లోన్లు మైనార్టీ మహిళలకు స్కిల్ డవలప్‌మెంట్ ద్వారా కుట్టుమిషన్లు ఉచితంగా అందజేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే దుల్హాన్ పథకం 50 వేల నుండి లక్ష రూపాయాలు ఇస్తామని చెప్పి చివరికు మెండి చెయ్యి చూపించారని విమర్శించారు. అదే విధంగా మైనార్టీ కార్పోరేషన్ లోన్లు విదేశీ విద్యను కాలరాశారు. మైనార్టీలకు న్యాయం చేసే ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. అనంతరం షేక్ అమీర్ భాషాను మైనార్టీనాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల టిడిపి పట్టణ అద్యక్షులు బొద్దులూరు మల్లికార్జుననాయుడు, మనుబోలు మండల టిడిపినాయకులు కోదండరామిరెడ్డి,. పొదలకూరు మైనార్టీనాయకులు మస్తాన్, ఖాదర్‌బాషా, మంజూరు ముక్తియార్, షేక్ జహీర్, తదతరులు పాల్గోన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని సమీప నివాస ప్రాంతంలో ఉన్న అన్ని ప్రైవేట్, అనైడెడ్ పాఠశాలల్లో ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 1వ తరగతిలో ఉచిత ప్రవేశం కోసం 25 శాతం సీట్లు కేటాయించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. ఫిబ్రవరి 23వ తేది నుంచి మార్చి 14వ తేది లోగా ఉచిత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం తల్లిదండ్రులు టోల్‌ఫ్రీ నెంబర్ 14417 ను ఉపయోగించుకోవాలన్నారు.

## మొబైల్ కేర్ సర్వీస్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కావలి పట్టణం ట్రంకురోడ్డు శివాజీ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ మొబైల్ కేర్ యాక్సెస్ సర్వీస్ షాపును శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. మొబైల్ సర్వీస్ ప్రాముఖ్యత ఎక్కువైందని, వినియోగదారుల పట్ల ఆప్యాయతగా వుంటూ వ్యాపారాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, శ్రీశైలం బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, వైసిపి నేత చక్రి తదితరులు పాల్గొన్నారు.

## సుకుమార్‌రెడ్డి అనుచరులు బైక్ ర్యాలీ



**అల్లూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధిలోని సుకుమార్‌రెడ్డి అనుచరులు బైక్ ర్యాలీని శనివారం అల్లూరు నుండి కొండబిట్రగుంట వరకు చేపట్టారు. 500 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. మన్నెమాల సుకుమార్‌రెడ్డిపై వైసిపి అధిష్టానం సస్పెన్షన్ వేటు ఎత్తివేయగా ఆయన అభిమానులు, వైసిపి శ్రేణులు ఎంతో ఉత్సాహంగా అల్లూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సుమారు 500 మంది బైక్‌లతో కొండబిట్రగుంటకు వెళ్లారు. సుకుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయడంతో స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మేడా కృష్ణారెడ్డి, సామంతుల సురేష్‌రెడ్డిలు మాట్లాడుతూ 14 నెలల క్రితం వైసిపి అధిష్టానం సుకుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసినా వైసిపి పార్టీని కనిపెట్టుకుని వున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో సస్పెన్షన్ వేటు ఎత్తివేసిందన్నారు. మళ్లీ కావలి నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతానికి, కావలి ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిలను తిరిగి గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా అల్లూరు నుండి బైక్ ర్యాలీగా కొండబిట్రగుంట వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సుకుమార్‌రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లూరు నగర, రూరల్ అభ్యర్థులను అభినందించిన జనసేన నాయకులు



**నెల్లూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త-వైద్యం ;** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల జాబితాలోచోటు దక్కించుకుని నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గలనుండి పోటీ చేయనున్న మాజీ మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డిలను జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ వారి మద్దతు దారులతో శనివారం వారి వారి కార్యాలయంలో మద్యారపూర్వకంగా కలసుకున్నారు. పుష్పగుచ్చాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లాలో పోటీ చేయనున్న ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి తగిన గుణఫాటం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వ ఏర్పాటు తధ్యమన్నారు. అలాగే ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించాలంటూ టిడిపి నాయకులు ఆందోళణ

**నెల్లూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త-వైద్యం ;** గతంలో తమ ప్రభుత్వ హయాంలోనే ఇంటి నిర్మాణాలుపూర్తి అయినా నేటీకి లబ్ది దారులకు ఇవ్వకుండా నిరుపయోగంగా టిడ్కో ఇళ్లను మార్చటం దారుణమని, వెంటనే ఈ ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేయ్యాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం నాయకులు వేమిరెడ్డి విజయబాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడ్కో ఇళ్ల వద్ద శనివారం ఆందోళణ నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతు నగరంలో పేదల దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నా ప్రభుత్వం వారికి నివాసనికి ఇళ్లు ఇవ్వలేదని ఆందోళణ వ్యక్తంచేశారు. ఐదేళ్ల ముందు మాజీ మంత్రి నారాయన భారీ వ్యయంతో వెంకటేశ్వరపురంతోపాటూ అల్లీపురంలో టిడ్కో ఇళ్లను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయటం జరిగిందన్నారు. పూర్తి అయిన ఇండ్లను వైకాపా ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే లబ్ది దారులకు ఇవ్వకుండా నిలిపివేదన్నారు. దీంతో ఈ ఇళ్లు అసాంఘిగ కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు తమకు తెలిపారన్నారు. వెంటనే వీటిని పంపిణీ చేయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ లబ్ధిదారులకు అవగాహన కల్పించండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక వెంకటేశ్వరపురం లేఅవుట్ బిట్-2 జగనన్న కాలనీ పురోగతిపై మెప్మా, హౌసింగ్ విభాగం, నగరపాలక సంస్థ హౌసింగ్ అమెనిటీస్‌కార్యదర్శులతో కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో శనివారం సమీక్ష నిర్వహించారు. జగనన్న కాలనీ లేఅవుట్ గృహాల నిర్మాణాలకు చెల్లించవలసిన లబ్ధిదారుని భాగస్వామ్యం మొత్తం చెల్లించి, గృహాలను స్వాదీనం పొందేలా యజమానునలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను లబ్ధిదారులకు త్వరతగతిన ఇళ్లు అందజేయుటకు లబ్ధిదారులకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. చెల్లించవలసిన మొత్తాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలన సంస్థ అదనపు కమిషనర్ యస్.శర్మద, మెప్మా పి.డి రవీంద్ర, హౌసింగ్ కార్పొరేషన్ పిడి నాగరాజు, హౌసింగ్ ఈఈలు దయాకర్ ,డిఈఈలు, ఏఈలు ,సీఎమ్ఎమ్, సిఓలు, సచివాలయ అమినెటిస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పురంధ్రీశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన పోట్లూరి

**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త-వైద్యం :** భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీలో రాష్ట్ర స్లమ్‌ప్రాంత ప్రముఖ్‌గా బీజేపీ గిరిజనమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులుని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరి నియమించారు. ఈ సందర్భంగా పురంధ్రీశ్వరిని విజయవాడలో బోయపాటివారి వీధి, సీతారామపురంలో ఉన్న రాష్ట్ర భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు శనివారం ఆమెను కలిసి శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వం ఉందా అనే సందేహంలో ప్రజలు



**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త-వైద్యం :** అసలు ఈ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఉందా అనే సందేహంలో ప్రజలు ఇప్పటికీ ఉన్నారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. శనివారం నగరంలోని 51వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో బోసుబొమ్మ, నక్కలోళ్ళ సెంటర్ తదితర ప్రాంతాల్లో నారాయణ పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా నిరుపేదలు జీవిస్తున్నారన్నారు. ఇక్కడ ఎవరితో మాట్లాడినా వారి కష్టాలు చెప్పుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారన్నాడు. ఖచ్చితంగా వారి జీవనస్థితి మార్చాలని, అది ప్రభుత్వం బాధ్యతన్నాడు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళు అయినా నిరుపేదలు నిరుపేదలుగానే ఉంటున్నారంటే అది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనన్నాడు. ప్రతిఒక్కరితో మాట్లాడి టీడీపీ అధికారంలోకి రాగానే వారందరికి వ్యాపారం చేసుకునేందుకు షాపులు ఏర్పాటుచేస్తానని ఆయన హామీఇచ్చాడు. టీడీపీ అధికారంలో ఉంటే అధికారుల్నే ఇక్కడికి పిలిచి అక్కడికక్కడే దుకాణాలు మంజూరు చేసేవాడినన్నాడు. అధికారంలోకి రాగానే చంద్రబాబుతో మాట్లాడి ఇక్కడ పేదలకు దుకాణాలు, ఇళ్ళు అందచేస్తానని నారాయణ హామీఇచ్చాడు. ఈ తరుణంలో విలేఖరుల అడిగిన ప్రశ్నలకు సమాధానంగా వైసీపీ ప్రభుత్వం, జగన్‌మోహన్‌రెడ్డిపై సెటైర్లు వేశాడు. ఈ జిల్లాలో రానున్న ఎన్నికల్లో 10కి 10సీట్లు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశాడు. ఈ కార్యక్రమంలో ఆ డివిజను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోగోలులో టిడిపి నేతలు సంబరాలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్ధిగా కావ్య కృష్ణారెడ్డిని శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో మొదటి జాబితాలో ప్రకటించడం పట్ల శనివారం మండల టిడిపి కార్యాలయం వద్ద నేతలు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, లక్కాకుల మాధవరావు, పి.మనోహర్, జి.సంజయ్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాప్రతిష్టలో పాల్గొన్న నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి విగ్రహాప్రతిష్టా మహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ వైసిపి యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వహస్తాలతో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకయ్య, శేషు, రత్నం పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా కావలిలో వైఎస్‌ఆర్‌సిపి జెండా ఎగురవేస్తాం



**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న సార్వత్రిక ఎన్నికలలో కావలిలో వైఎస్‌ఆర్‌సిపి జెండా ఎగురవేసి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయానికి కృషి చేస్తానని వైసిపి సీనియర్ నేత, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బోగోలు మండలం కొండబిట్రగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సుకుమార్‌రెడ్డిని సస్పెన్షన్ తర్వాత పార్టీలోకి స్వాగతించినందుకు ఆయన అభిమానులు మొక్కుబడులు, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా కొండబిట్రగుంట దేవస్థాన దిగువ భాగాన శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రజల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రెండో సారి సియంగా, కావలి ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్‌రెడ్డిల గెలుపుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనను వైసిపిలో తిరిగి చేర్చుకోవడానికి శ్రద్ధ తీసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి అగ్రనేతలు విజయసాయిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, బాలినేని శ్రీనివాసులురెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో బంధుతత్వం, వ్యాపారా లావాదేవీలు వున్నాయని కానీ ఆయన సిద్ధాంతాలు వేరని తాను లొంగబోనని స్పష్టం చేశారు. నీతి బాహ్యమైన రాజకీయాలు చేయను, రాజకీయంగా తాను ఈ స్థాయికి చేరుకోవడానికి కారకులు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని తెలిపారు. తనకు తండ్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. అంతటి వారికి తాను ద్రోహం చేయనన్నారు. కుటుంబంలోని వచ్చిన సమస్యలను తామే పరిష్కరించుకున్నామని అవన్ని సమిసిపోయాయన్నారు. త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, తాను భేటి అవుతామని, ఆ తర్వాత నియోజకవర్గంలో తనకు అప్పగించినంత వరకే పనిచేస్తానని చెప్పారు. అంతకుముందు కావలి మండలం నుంచి ఆయన అనుచరులు, కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**వింజమూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని మోటచింతలపాళెం సబ్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కావలి మండలం గట్టుపల్లికి చెందిన మంతు శ్రీనివాసులు-రత్నమ్మ కుమారుడు తిరుమల దుత్తలూరు మండలం జంగాలపల్లికి తన అమ్మమ్మ వద్దకు బయలుదేరాడు. వింజమూరు నుండి గుండెమడకల వైపు వెళుతూ మోటచింతలపాళెం వద్దకు వెళ్ళగానే తనకు ముందుగా వెళుతున్న వాహనాన్ని అధిగమించి వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న బొలోరు ట్రక్ వాహనాన్ని ఢీకొనింది. దాంతో తీవ్ర గాయాలు కావడంతో వింజమూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్ ఉసీనా, డాక్టర్ ముస్వీర్‌లు ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కావలికి తరలించాలని తిరుమల కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులకు ఎలాంటి సమాచారం లేదని ఎస్‌ఐ కోటిరెడ్డి తెలిపారు.

# రాజ్‌కుమార్‌కు నివాళులర్పించిన కావ్య, మాలేపాటి



**కావలి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చినరాముడుపాలెం గ్రామానికి చెందిన వాయిల రాజ్‌కుమార్(24) గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి, మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు శనివారం చినరాముడుపాలెంలోని వారి నివాసానికి వెళ్లి రాజ్‌కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, సోమయ్య గారి రమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# అళహరి సుధాకర్ సమక్షంలో జనసేనలోకి భారీ చేరికలు



**కావలి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ సమక్షంలో జనసేన నాయకులు నానీ ఆధ్వర్యంలో యువత భారీగా జనసేన పార్టీలోకి చేరారు. వారందరికి అళహరి సుధాకర్ జనసేన పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అళహరి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో జనసేన పుంజుకుని బలపడుతుందనడానికి నిదర్శనం భారీగా యువత చేరడమేన్నారు. వీరు తన వెంట నడుస్తానని చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలు మాకెంతో నచ్చాయని అందుకే జనసేనలో చేరడం జరిగిందని యువత చెప్పడం ఆనందంగా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో జనసేనకు అత్యధిక ఓటింగ్ శాతం వుందన్నారు. అత్యధిక శాతం నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఒక క్రమశిక్షణతో నా వెంట నడవడానికి సిద్దంగా వున్నందుకు సంతోషంగా వుందని తెలిపారు. జనసేన పార్టీలో ఏడుకొండలు, చందు, రమేష్, వెంకి, మదన్ తదితర యువత చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, అధికార ప్రతినిధి రుషికేష్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్, కావలి రూరల్ మండల అధ్యక్షులు వెంకయ్య, వార్డు అధ్యక్షులు జాని, జిలానీ, జనసేన నాయకులు కృష్ణయ్య, నాగార్జున, శ్రీను, నవీన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌కు దారేది..?

**మనుబోలు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** రైల్వే స్టేషన్‌కు దారి లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. మనుబోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతుండగా, రైల్వే స్టేషన్ దారి కనుమరుగౌతుంది. ఇటీవల రైల్వే స్టేషన్‌లో చక్కని వసతులు కల్పించారు. ఈక్రమంలో ప్లైఓవర్ ఫుట్‌పాత్ వంతెన కూడా లక్షల వ్యయంతో నిర్మించారు. అయితే రైల్వే స్టేషన్‌కు పడమరగా ఎంట్రన్స్‌లో ఉన్న దారి ముందు యార్డు కోసం రైల్వే ట్రాక్ వేశారు. ఫలితంగా వంతెన దగ్గర నుండి దారి న్యారోగా కనిపించి కనిపించనట్లుగా తయారైంది. ఆ దారి కాస్త మట్టి రోడ్డు, గుంతలు గుంతలుగా అధ్వాన్నంగా దర్శనమిస్తుంది. ఇక రైల్వే స్టేషన్ తూర్పుగా కాగితాలపూర్ జంక్షన్ నుండి వచ్చే దారిని ఎవ్వరు పట్టించుకునే దాఖలాలు లేవు. ఈ రోడ్డు వర్షం వస్తే బురదమయమై ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇది ఆర్‌అండ్‌బికి, ఇటు పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించింది కాకపోవడంతో రైల్వే స్టేషన్ రోడ్డును ఎవ్వరు పట్టించుకోవడం లేదు. ఫలితంగా యూనిట్‌లో వెళ్లి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఈ దారి రోడ్డు మార్గం సరిగ్గా లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు రోడ్లు రైల్వే శాఖ దృష్టి పెట్టి ఆ రోడ్డు వేస్తే రైల్వే స్టేషన్ ప్రయాణికులకు చక్కని సౌకర్యంగా ఉంటుందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** బోగోలు పంచాయతీలోని యాదవపాళెంలో గత కొన్ని సంవత్సరాల నుండి లోవోల్టేజి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఈ విషయాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారమైందని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తెలిపారు. గతంలో వున్న 63 కెవి ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో వంద కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, యాదవపాళెం వాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఐసీడీఎస్ పథకాలపై ప్రజల్లో అవగాహన



**కోవూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న వివిధ పథకాలపై శనివారం కళాజాత బృందం కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ పథకాలపై లయబద్ధంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో బుర్రకథ రూపంలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

# దీపాల రాధాకృష్ణమూర్తి సమాజం కోసం పనిచేశారు



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జవహర్ భారతి కళాశాల మాజీ బాటని విభాగాధిపతి, ప్రముఖ విద్యావేత్త దీపాల రాధాకృష్ణమూర్తి జీవితకాలం సమాజం కోసం పనిచేశారని ఆయన మృతి తీరని లోటు అని పలువురు వక్తలు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్‌లో శనివారం దీపాల రాధాకృష్ణమూర్తి సంతాప సభ జరిగింది. ఈ సభలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షత వహించారు. జవహర్ భారతి మాజీ అధ్యాపకులు డాక్టర్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ ఎ.మధుసూదన్‌రావు, లైబ్రేరియన్ డాక్టర్ డి.వెంకట్రావు, ఎస్.జయప్రతాప్‌రెడ్డిలు మాట్లాడారు. సర్వహితైషి అనే సంస్థను స్థాపించి పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహించారన్నారు. బాటని విభాగాధిపతిగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అధ్యాపకుడుగా మంచి గుర్తింపు పొందారన్నారు. ఈ సభలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, కె.హరినారపరెడ్డి, టి.మురళీధర్‌రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన సుధాకర్‌రెడ్డి



**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజవర్గం 23వ డివిజన్ పడారుపల్లికి చెందిన వైసీపీ నాయకుడు పామూరు సుధాకర్‌రెడ్డి, శనివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి శాలువా సత్కరించాడు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ఉపకరణాలు పంపిణీ



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ సహకారంతో కావలి ముసునూరులోని కస్తూరిబా కళాశాలలో శనివారం పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్.ఎలైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.యం.సంధ్యారాణి మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి విద్యార్థులను ఉత్సాహపరుస్తూ పరీక్షా సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాధవి మాట్లాడుతూ అమెరికాకు చెందిన సహృదయ ఫౌండేషన్ చైర్మన్ తాడివాక బిందు, వారి టీం సభ్యులు సహకారంతో పేద విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, హెప్సీ సైమన్, ప్రవీణ, రాజేశ్వరి, వరలక్ష్మి, అలహరి పద్మావతి, తొట్టెంపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి మా కక్షిదారులైన బాలాజీ ఏజెన్సీస్ & ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ వారు తెలియజేయడం ఏమనగా! క్రింద కనబరచిన వ్యక్తులు వారి పేరు ప్రక్కనే కనబరిచిన టోటల్, డ్యామేజ్‌డు వాహనములు రిపేరు చేయుట కొరకు, తిరుపతి మరియు నెల్లూరులో గల మా మహేంద్ర షోరూమ్ వద్ద క్రింది కనబరచిన పట్టికలో చెప్పియున్న వాహనాలు విడిచిపెట్టి వెళ్ళడము జరిగినది. వారికి రిపేరు గల ఖర్చు మరియు రోజుకు రూ.150/- లు చొప్పున పార్కింగ్ చార్జీస్ కట్టించవలసి వస్తున్నదని మా కక్షిదారులు తెలియపరచియున్నారు. కాని చాలా సంవత్సరములు గడిచినను రిపేరు కొరకు చార్జీలు క్రింద కనినవారు కట్టియుండలేదు. పలుమార్లు ఫోన్లు ద్వారా, లెటర్లు ద్వారా వచ్చి వాహనము తీసుకు వెళ్ళమని మా కక్షిదారులు తెలియపరచియున్నారు. అయినను క్రింది కనిన వాహనములు ఎవరూ వచ్చి తీసుకువెళ్ళలేదు. చాలా సంవత్సరముగా అలా విడిచి పెట్టడము వలన వాహనములు బాగా త్రుప్పు పట్టి శిధిలములు అయినవి. మా షోరూమ్ వద్ద వాటిని నిల్వయుంచలేకపోచున్నాము. మా కక్షిదారులకు మీరు కట్టవలసిన పార్కింగ్ చార్జస్ కట్టవలసినదిగా ఈ జనరల్ నోటీసు ద్వారా మా కక్షిదారులు, పై కనబరిచిన వారికి తెలియ చేస్తున్నారు. ఈనాటి నుండి 15 రోజులలోపు క్రింద కనబరచిన వారు వచ్చి మా కక్షిదారులు విధించిన చార్జీలు కట్టి, వారి శిధిలమైన వాహనములు మా కక్షిదారుల ప్రాంగణము నుండి తీసుకు వెళ్ళవలసియున్నది. లేనిచో మా కక్షిదారులు తగు సివిల్ చర్యలు, క్రింద కనబరచిన వారి మీద తీసుకోగలరు మరియు క్రింద కనబరిచిన శిధిలమైన వాహనములు బహిర్గతం (Dispose) చేసి తొలగించబడుతాయి.

| S.NO. | MODEL | VEHICLE NO | CUSTOMER NAME |
|---|---|---|---|
| 1 | ALFA PLUS | AP26 TC 9872 | RAPURU RAVI KUMAR |
| 2 | BOLERO CAMPER | AP26 TT 4289 | AKKI BHASKAR REDDY |
| 3 | GENIO | AP10 W 5335 | EXTOL INFROCON INDIA PVT LTD |
| 4 | LOGAN | AP04 N 3066 | M.PARAMESWARA |
| 5 | MAXIMO | AP26 TA 4367 | ANNAPU REDDY SRI HARI |
| 6 | GIO | AP03 TA 0286 | SUDHEER REDDY BHOGANATHAM |
| 7 | MAXIMO PLUS | AP26 TC 4354 | M.JAGAN MOHAN |
| 8 | MAXXIMO | AP26 TA 1799 | V GANESH KUMAR |
| 9 | BOLERO CAMPER | AP27 U 9313 | B.PARIHAR |

M.Vani
Advocate, Tirupati.
9440353827

ఇట్లు... బాలాజీ ఏజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్
వి.సతీష్, ఇంటర్నల్ ఆడిటర్, సెల్: 9299999353

# 109వ రోజు ప్రతి అడుగు ప్రజల కోసం



**కోవూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని దళితవాడ, తదితర ప్రాంతాల్లో శనివారం కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి 109వ రోజు ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ఇంటింటికీ తిరగి వారికి అర్థమయ్యే రీతిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం తప్పక అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు స్థానిక ప్రధాన రహదారిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతలు మల్లారెడ్డి, నాటకరాణి వెంకట్, దారా విజయ్‌బాబు, ఉయ్యూరు వేణు, బాల రవి, మస్తాన్, సుబ్బారెడ్డి, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# వైసీపీని గద్దెదించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త-వైద్యం :** అధికారమధంతో వైసీపీ పార్టీ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజల ఆర్థికమూలాలను దెబ్బతీస్తోందని, దీనిని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో ఆపార్టీని గద్దెదించాలని మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి పేర్కొన్నాడు. శనివారం నగరంలోని వెంకటేశ్వరపురంలో జరిగిన ప్రజాపోరు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వాకాటి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు జగన్ దిష్టిబొమ్మ స్టిక్కర్‌ని అంటించుకుని తాము ప్రవేశపెట్టిన పథకాలుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నాడు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి పనులు వైసీపీ ప్రభుత్వం చేపట్టలేదని ఆయన ఆరోపించాడు. ప్రజల ధనాన్ని జగన్ దోచుకోవడం దాచుకోవడం తప్ప మరొకటి చేయలేదని విమర్శించాడు. ఆపార్టీ పాలకులు కూడా దోచుకోవడమే వృత్తిగా జీవిస్తున్నారని మండిపడ్డాడు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం, కేసులు బనాయిస్తూ అప్రజాస్వామిక పాలనకు జగన్ తెరతీశాడన్నాడు. నరేంద్రమోదీ మూడో పర్యాయం ప్రధానిగా కానున్నాడని, మోదీకి మద్ధతుగా నగర ప్రజలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్టేటి సురేంద్రరెడ్డి, బీజేపీ నమామి గంగ రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్, జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, చిలకా ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షుడు వెంకటేష్, ముద్దు భాస్కర్, చచ్చాల ప్రసాద్, పోకూరు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు సర్వం సిద్ధం



**కోవూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని మూడు ప్రధాన కేంద్రాల్లో ఆదివారం గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను చేపట్టారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో , వీటితో పాటు కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టీఎన్‌సీ కళాశాలలో ఆదివారం ఈ గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్‌గౌడ్‌లు మూడు పరీక్షా కేంద్రాలను నిశితంగా పరిశీలించి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే అభ్యర్థులు కేవలం హాల్ టికెట్ తప్ప మరే వస్తువులను కేంద్రానికి తీసుకురాకూడదని అధికారులు పేర్కొంటున్నారు. వాచ్‌లు గానీ, సెల్‌ఫోన్‌లు గానీ ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రానికి అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతందని అధికారులు తెలిపారు. 9 గంటల కల్లా పరీక్ష రాసేవారు రావాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# మినగల్లు ఇసుక రీచ్ వద్ద జనసేన కిషోర్ నిరసన



**బుచ్చి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ఇసుక అక్రమం వాణాను ప్రశ్నిస్తు జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ బుచ్చి రెడ్డిపాళెం మండలం మినగల్లు గ్రామం వద్ద " జగనాసుర 10 తలలతో " వినూత్న నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక పక్క ఎన్‌జిటి అనుమతులు ఉల్లంఘించి యదేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మినగల్లులో జియోటాక్ ఒక స్థలంలో ఉండగా నాలుగు ప్రదేశాల్లో విచ్చలవిడిగా ఇసుక అక్రమరవాణా చేస్తున్నారు. అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నిస్తే ఇసుక రీచ్ వద్ద సిబ్బంది దాడికి పాలుపడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎక్కడ అక్రమ తవ్వకాలు జరగడం లేదని చెబుతున్నారని, సంబంధిత అధికారులు కాల్ చేస్తే అనుమతులు ఉన్నాయ్ అంటున్నారు జిల్లా స్థాయిలో అధికారుల మధ్య పొంతనలేని సమాదానాలు చెబుతున్నారని ఆయన తెలిపారు. నదిలో ఇసుకను పెద్దపెద్ద యంత్రాలతో తొవ్వినందున భూగర్భ జలాలు ఇంకిపోయి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నీళ్ళు కూడా దొరకవని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు లేదా ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారిపైన కేసులు పెట్టడం దారుణమని అన్నారు. ప్రజలు ఈ అరాచాకాన్నికి చరమగీతం పలకాలని రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం, జనసే పార్టీ అభ్యర్ధులను గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, కోవూరు నియోజకవర్గం జనసైనికులు సాయిగౌడ్, సాయి హమచంద్రయాదవ్, ప్రశాంత్‌గౌడ్ ,మానిష్, కేశవ, కార్తీక్, శ్రీను, వర తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు మమ్మల్ని గెలిపిస్తాయి- ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** నెల్లూరు సిటీలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మమ్మల్ని గెలిపిస్తుంది అంటూ ఎన్నికల ప్రచారంలో సిటీ అభ్యర్థి జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. నగరంలోని 40వ డివిజన్ కొంబదిబ్బ, మున్సిపల్ క్వార్టర్స్, కొనేటిమిట్ట ప్రాంతాల్లో నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని, సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలన్న.. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నగర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ప్రజలే చెప్తుంటే చాలా సంతోషంగా ఉందని ఖలీల్ అహ్మద్ అన్నారు. విద్య, వైద్యం, డ్వాక్రా, వ్యవసాయం, సంక్షేమాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని, ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత జగన్ ఒక్కడికే దక్కిందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, వైసీపీ నాయకులు మానికల సునీల్, నూనె ప్రసాద్, మిద్దె మురళీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మంగారి కళ్యాణం





**కోవూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పోతులూరి బ్రహ్మంగారి దేవస్థానం ప్రాంగణంలో మాఘమాస శుద్ధ పౌర్ణమి పర్వదినం సందర్భంగా శనివారం ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నవనీత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో అభిషేక పూజా కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం వీర బ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మల కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న ఆగమ శాస్త్ర పండితులు బృందావనం శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని భక్తు లకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి దంపతులు, శ్రీనివాసులురెడ్డి దంపతులు పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్న విజయవంతం చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు రాఘవాచార్యులు, జయప్రకాష్ స్వామి, నాగరాజస్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి , భక్తులు ఉన్నారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో చెన్ను,కలిమిలి పూజలు



**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి24ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని పెంచలకోన దేవస్థానం తాజా మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి నాయకుడు కలిమిలి రాంప్రసాద్ రెడ్డిలు, శనివారం దర్శించుకున్నారు. మాఘపౌర్ణమి పర్వదినం సందర్భంగా వారు రాపూరు మండలంలోని ఇతర వైసిపిముఖ్య నాయకులతో కలసి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామివారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,కూకూటి పెంచలయ్య, దేసు బాస్కర రెడ్డి, అకిలివలస,తూమాయి,బోజ్జనపల్లి గ్రామ సర్పంచ్‌లు చెన్ను పెంచల రెడ్డి, పైడిపూల చంద్రమోహన్, ఏటూరు నాగభూషణం రెడ్డి, నాయకులునల్లవడ్ల రాధకృష్ణా రెడ్డి,దేసు బాస్కర రెడ్డి,సమయం ప్రసాద్,మేరిగ శంకర్,కూనిపోగు కన్నయ్య, చింకర్ల రామయ్య,కొండూరు రమేష్, ఫటాన్ ఛాన్ భాషా, మాజీ యంపీపీలు ఇసల్ల ప్రకాష్,కానగల పెంచలయ్య, ఆందెన తులసీ రామ్ రెడ్డి, గణేష్ రెడ్డి, గొర్ల వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులున్నారు.

## నాకు తోడుగా మీరు - మీకు అండగా నేను



**వింజమూరు ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నాకు తోడుగా మీరు – మీకు అండగా నేను ఉంటూ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండాను ఉదయగిరి కొండపై ఎగురవేయాల్సిన సమయం ఆసన్నమైందని కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం శనివారం ప్రకటించిన లిస్టులో కాకర్ల సురేష్ అభ్యర్థిగా ఉండడంతో బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద కాకర్ల సురేష్ అభిమానులతో ఆ ప్రాంతం సంబరాలు మిన్నంటాయి. నియోజకవర్గ పరిధిలో కాకర్ల సురేష్‌ను కలిసేందుకు పదుల సంఖ్యలో వాహనాల్లో వచ్చి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , యువనాయకుడు నారా లోకేష్ , పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తనపై ఎంతో నమ్మకంతో ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిగా తన పేరును ఖరారు చేశారన్నారు. రెండేళ్ళ నుండి ఈప్రాంతంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అందిస్తున్న సేవలకు ఈ ప్రాంత ప్రజల ఆశీస్సుల వలనే తనకు అధిష్టానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందన్నారు. నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలంలో యర్రంరెడ్డిపల్లి గ్రామంలో తన తండ్రి వెంకటసుబ్బానాయుడు తన తల్లి ప్రమీలకు ఈప్రాంతంపై ఎనలేని ప్రేమ , ఆప్యాయత కలిగి ఉండేవారన్నారు. తనతండ్రి విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఉదయగిరి లో విధులు నిర్వహించారని, తన తల్లి కలిగిరి మండలం సిద్ధన కొండూరు గ్రామానికి చెందిన వారు కావడంతో తమకు ఈప్రాంతంలో బంధుత్వం , స్నేహితులు, శ్రేయోభిలాషులు ఎంతోమంది ఉన్నారన్నారు. తన విద్యాభ్యాసం బుచ్చిరెడ్డిపాళెం హైస్కూల్, కాలేజీ పూర్తిచేశానని , బి.టెక్ విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తిచేసి హైదరాబాద్‌లో ఉద్యోగంలో చేరి జీవితాన్ని ప్రారంభించానని, అనంతరం నార్త్ కరోలీనా రాష్ట్రంలో తెలుగు సంఘం అధ్యక్షుడిగా పనిచేశానన్నారు. అక్కడ కూడా తన తెలుగువారికోసం తానా లో టీం స్క్వేర్ డిపార్ట్‌మెంట్ చైర్మెన్‌గా సేవలందించి వెయ్యికుటుంబాలకు పైగా సహాయ సహకారాలు అందించామన్నారు. ఈప్రాంతంపై ఉన్న మమకారంతో తన సోదరుడు సునీల్‌తో కలసి తనమాతృభూమి రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశంతో ట్రస్ట్ ఏర్పాటు చేశామన్నారు. వింజమూరులోని అన్న కాంటీన్‌ను ఏర్పాటు చేసి రోజు వందలాదిమందికి అన్నదానం చేస్తున్నా మన్నారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను ఆదర్శంగా తీసుకొని ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్యరథాన్ని ఏర్పాటు చేసి ఉదయగిరి నియోజకవర్గంలో ని ప్రతి మండ లంలో ప్రాథమిక వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నా మన్నారు. ఎంతోమందికి కంటిచూపు పరిక్షలు నిర్వహించి ఆపరేషన్లు ఉచితంగా చేయించామన్నారు. మహిళల అభ్యున్నతికి ఉచిత కంప్యూటర్ కోర్స్ ఉచిత టైలరింగ్, ఉచిత బ్యూటీషియన్ కోర్సులు నిర్వహిస్తూ మహిళా సాధికారతకు కృషి చేశామన్నారు. భవిష్యత్తులో కూడా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గంలోని మాజీఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్‌కు,కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో ఉదయగిరి కోటపై

## కొండబిట్రగుంటలోమాఘ పౌర్ణమి గరుడ సేవ



**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థా నం లో శనివారం మాఘ మాస పౌర్ణమిని పురస్కరించుకుని గరువ సేవ ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రతి మాసంలో టిటిడి తరహాలో కొండబిట్రగుంటలో పౌర్ణమి గరుడ సేవ నిర్వహిస్తుండటం తెలిసిందే. గోవింద నామ స్మరణతో గరుడ సేవపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దర్శనమిచ్చారు. ఉభయకర్తలతో పాటు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవరా ధాకృష్ణ, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నార.

## ఘనంగా స్వామివారికి అభిషేక పూజలు



**కోవూరు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలో వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి శనివారం మాఘమాస శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో చేపట్టారు. రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.




## రెక్కలు విరిచేందుకు సిద్ధమైన ప్రజలు



**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త- వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ గుర్తు అయిన ఫ్యానురెక్కలు విరిచేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నాడు. శనివారం నగరంలోని 52వ డివిజనులో షాసామహల్, ఇసుకడొంక ప్రాంతాల్లో అబ్దు ల్‌అజీజ్ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పం పిణీ చేసి, నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశాడు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అభివృద్ధి పాలన ఎవరిదో విధ్వంసక పాలన ఎవరిదో ప్రజలకు పూర్తిగా అర్థం అయిపోయిందన్నాడు. బూటకపు ప్రసంగాలుమాని వైసీపీ నాయకులు బహిరంగచర్చకు రావాలని ఎవరిది స్వర్ణయుగ పాలనో ఎవరిది రాతియుగపు పాలనో తేల్చుకుందామని ఆయన సవాల్ విసిరాడు. జగన్ సిద్ధమంటూ అని సభలు పెట్టి అసుద్ధ మాటలు మాట్లాడుతున్నారని, 2019లో ప్రజలకు ఇచ్చిన ఒక్కఛాన్స్ జగన్‌కు రాజ కీయంగా ఇదే చివరి ఛాన్స్ అని ఆయన అన్నాడు. దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా జగన్: మారి పోయాడని, పేదల గురించి మాట్లాడే అర్హత ఆయనకి లేదని అజీజ్ మండిపడ్డాడు. జగన్ పేరుచెపితేనే మొదట గుర్తుకు వచ్చేది అధిక ధరలు, పన్నులు, చార్జీలపెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసాత్మక రాజకీయాలు మాత్రమేనన్నాడు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్, యశ్రబ్, పాషామొహిద్దిన్, షాహీనా, సుధీర్, చోటు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మార్చి1 నుండి ఇంటర్ పరీక్షలు

**మనుబోలు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మార్చి1వ తేదీ నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ 90మంది, సెకండ్ ఇయర్ 67మంది పరీక్షలు రాయనున్నారు. 2018నుండి వీరంపల్లి రోడ్డు వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. ఈ ఏడాది ఎట్టకేలకు మనుబోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి సెంటర్‌ను మంజూరు చేశారు. ఆ కాలేజీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కృషితో మనుబోలుకు




సెంటర్ రావడం విశేషం. ప్రతి ఏటా విద్యార్థులు వెంక టాచలం వెళ్లి పరీక్షలు రాయడం చాలా ఇబ్బందిగా ఉండేది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మనుబోలు బాలికల హైస్కూల్‌లో జూనియర్ ఇంటర్‌ను ప్రారంభించారు. 35మంది జూనియర్ ఇంటర్‌లో విద్యార్థులకు విద్యబోధన జరిగింది. వీరిని కూడా మనుబోలు జూనియర్ కాలేజీకి జత చేస్తూ ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్ ఉన్నతాధికారులతో మాట్లాడి సెంటర్ రావడానికి చేసిన కృషి ఫలించింది. ఈ ప్రయత్నంలో సెకండ్ ఇయర్ 67మంది, ఫస్ట్ ఇయర్ 90 మంది మొత్తం 157 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. చీఫ్ డి.దిలీప్‌కుమార్, డిపార్టుమెంట్ ఆఫీసర్ ప్రసాద్ వ్యవహారిస్తారు. ప్రశ్నా ప్రతాలు సోమ, మంగళ, బుధవారం రోజు తీసుకువచ్చి స్థానిక పోలీసు స్టేషన్‌లో భద్రపరుస్తారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. కాలేజీల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లోఉంటుందని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## త్వరలో ప్రజా ప్రభుత్వం



**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాత వార్త-వైద్యం** త్వరలో ప్రజలచేత ఎన్నుకోబడనున్న ప్రజా ప్రభుత్వం రానుం దని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నాడు. శనివారం నగరంలోని 15వ డివిజనులోని బాలాజీనగర్ ప్రాంతంలోని అన్నపూర్ణ అపార్డుమెంటు పరిసర ప్రాంతాల్లో బాబుష్యూ రిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని శ్రీనివాసులురెడ్డి నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ ఐదేళ్ళపాలనలో నగరంలో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలేలేవన్నాడు. టీడీపీ హయాంలో నారాయణ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందరుకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశాడన్నాడు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైపులైను లాంటివి తీసుకురావడమే కాకుండా, నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్ధేందుకు పనులుచేసి పూర్తికావస్తున్న తరుణంలో ఎన్నికలకోడ్ రావడంతో 10శాతం పనులు మిగిలిపోయాయన్నాడు. మిగిలిన పనులను ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి పూర్తిచేశాడని ఆయన హామీఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కేపీ చౌదరి, ఆకుల హనుమంతురావు, కమ్మ కళ్యాణి, బషీర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కావలిని కాపలా కాస్తా! ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించండి !!



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తొలి జాబితాలోనే తనను కావలి టిడిపి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల చంద్రబాబుకు, పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నానని కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. 'ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే కావలిని కాపలా కాస్తూ కనకపట్నం చేస్తానని' కావ్య తెలిపారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తనకు టికెట్ వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరిని కలుపుకు నిపోతానన్నారు. ఈ ఎన్నికలలో తనను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడతానన్నారు. కావలి నియోజకవర్గాన్ని వ్యవసాయ రంగంగా తీర్చిదిద్ది చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తానన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు పారిశ్రామిక రంగంగా కావలిని అభివృద్ధి చేస్తానన్నారు. రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం, తదితర వాటిలలో కావలి యువతకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గం దోపిడీలకు నిలయంగా మారిందన్నారు. కావలిని గంజాయి వనం చేశారన్నారు. ప్రశాంతత లోపించిందన్నారు. తనకు ఒక్క సారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే కావలి నియోజకవర్గం ప్రశాంత వాతావరణంలో పయనించేలా పాటుపడతానన్నారు. కావలి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తానన్నారు. ఈ సమావేశంలో టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ టిడిపి తొలి జాబితాలో మన కావ్య కృష్ణారెడ్డి పేరు వుండటం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఇక నుంచి ఆయన ఇన్‌చార్జ్ కాదని టిడిపి అభ్యర్థి అని తెలిపారు. కావలి నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించుకుంటామన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి గెలిపిస్తామన్నారు. వాలంటీర్లను చూసి ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయన్నారు. భారీ మెజార్టీతో కావ్యని గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామన్నారు. ఈ సమావేశంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బీద గిరిధర్, టిడిపి రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ పాల్‌శెట్టి, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, తదితర నేతలు పాల్గొన్నారు.

## అధికారం టీడీపీ జనసేనలదే



**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త-వైద్యం** రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేనల కూటమిదే అధికారమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. శనివారం నారాయణ మెడికల్ కళాశాలలోని క్యాంపు కార్యాలయంలో నారాయణ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల అభ్యర్థుల పేర్లను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటి జాబితాలోనే ప్రకటించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, వారికి కృతజ్ఞతలు తెలిపాడు. నగరంలో అత్యధిక మెజార్టీతో గెలిపించి చూపిస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశాడు. పార్లమెంటు స్థానాలు అన్నీ కూడా టీడీపీ కైవసం చేసుకుంటుందని అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నాడు. వైసీపీకి గత ఎన్నికల్లో 151 సీట్లను ప్రజలు ఇస్తే ఆ నమ్మకాన్ని వమ్ముచేసుకు న్నారని ఆయన ఆరోపించాడు. వారు చేస్తున్న అరాచకపాలనకు తట్టుకోలేకే ప్రజలు నేడు వైసీపీపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నాడన్నాడు. అధికారంలోకి రాగానే తొలుత నగరంలో మిగిలిపోయి ఉన్న పనులను పూర్తిచేస్తానని, పేదల సొంతింటి కల నెరవేర్చుతానని నారాయణ చెప్పాడు.

## హెల్త్ అసిస్టెంట్లకు శానిటరీ ఇన్స్పెక్టర్‌లుగా పదోన్నతలు



నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి24 ,ప్రభాతవార్త నెల్లూరు నగరపాలక సంస్థలోని హెల్త్ విభాగం దీర్ఘ కాలికంగా హెల్త్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న కె.గిరిష్ కుమార్ ,టి. ఈశ్వర య్య ,షేక్. మహబూ బ్‌షరీఫ్ లకు శానిటరీ ఇన్స్పెక్టర్‌లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు.కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పదోన్నతులు పొందారు.